నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మహబూబాబాద్

గురువారం 5 అక్టోబర్ 2023 THURSDAY, OCTOBER 5, 2023 | MAHABUBABAD | పేజీలు : 12 PAGES


# ఓటరు జాబితా రెడీ



- ప్రకటించిన జిల్లాల కలెక్టర్లు
- వెల్లడించిన అధికారులు
- నియోజకవర్గాలవారీగా వివరాలు

మహబూబాబాద్ : 245765

డోర్నకల్ : 214154

పాలకుర్తి : 237750

అసెంబ్లీ ఎన్నికల్లో అత్యంత కీలకమైన ఓటర్ల జాబితా సిద్ధమైంది. జిల్లా ఎన్నికల అధికారుల హోదాలో కలెక్టర్లు బుధవారం తుది జాబితాను వెల్లడించగా శాసనసభ నియోజకవర్గాలవారీగా మొత్తం ఓటర్లు, మహిళలు, పురుషులు, థర్డ్ జెండర్ ఓట్ల వివరాలు ఉన్నాయి. మండలాలు, గ్రామాలు, పోలింగ్ కేంద్రాల వారీగానూ ఈ వివరాలను పొందురుపరచగా ఈ ఏడాది జనవరిలో ప్రకటించిన జాబితాతో పోలిస్తే సగటున ప్రతి నియోజకవర్గంలో 2నుంచి 5 శాతం దాకా ఓటర్లు పెరిగారు. తుది జాబితా విడుదల కావడంతో ఎన్నికల ప్రక్రియను అధికారులు వేగవంతం చేస్తున్నారు.

*- వరంగల్, అక్టోబరు 4 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

# అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పాలన సాగిస్తున్నారని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. తొర్రూరు మండలం గుర్తూరు, హరిపిరాల గ్రామాల్లో బుధవారం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మహిళలకు బతుకమ్మ చీరెలు, యువతకు క్రీడా సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సీఎం కేసీఆర్ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో రూ. కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు. 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. సంక్షేమ పథకాలతో బీఆర్‌ఎస్ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు.

*- తొర్రూరు, అక్టోబర్ 4*



తొర్రూరులో మహిళకు బతుకమ్మ చీరను అందజేస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

దేశంలో ఎక్కడా లేనివిధంగా పథకాల అమలు

- నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో రూ. కోట్లతో అభివృద్ధి పనులు
- 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దే
- బీఆర్‌ఎస్ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయం
- రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

8లో

# ప్రతి తండాకు కేసీఆర్ పథకాలు

8లో

- బీఆర్‌ఎస్ పాలనలో గ్రామాలకు సకల సౌకర్యాలు
- ఎంపీ మాలోత్ కవిత
- ప్రజలకు పాలేరుగా పనిచేస్తా.. వలస పార్టీలకు ఓటు వేయవద్దు
- ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్



మహబూబాబాద్ మండలం సికింద్రాబాద్ తండాలో పంచాయతీ బిల్డింగ్ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీ కవిత, ఎమ్మెల్యే శంకర్‌నాయక్

# అభివృద్ధిలో మనమే నంబర్ వన్

గూగుల్‌లో వెతికినా కనిపిస్తది

- అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతున్న సీఎం కేసీఆర్
- మరోసారి హ్యాట్రిక్ కొట్టనున్న ముఖ్యమంత్రి
- డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్
- రూ. 20 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

2లో



గృహలక్ష్మి లబ్ధిదారులకు అనుమతి పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

# సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్‌కు రక్ష



మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్న ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియానాయక్

- అన్ని వర్గాల ప్రజలకు ఫలాలు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దే
- స్వరాష్ట్రంలో మారిన పల్లె, పట్టణ రూపురేఖలు
- ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియానాయక్
- బయ్యారంలో బతుకమ్మ చీరెలు, కల్యాణలక్ష్మి, కేసీఆర్ స్పోర్ట్స్ కిట్ల పంపిణీ

2

# దేశ రక్షణలో యువకులు ముందుండాలి

- క్రీడలకు పుట్టినిల్లు.. తెలంగాణ.. మాజీ కల్నల్ శ్రీనివాస్‌రావు
- ఆర్మీలో ఉద్యోగం సాధించిన 13 మంది యువకులు, వారి తల్లిదండ్రులకు సన్మానం

3లో